# ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వారి కార్యాలయము

## ఆంధ్ర ప్రదేశ్ :: అమరావతి

## SSC పబ్లిక్ పరీక్షలు, ఏప్రిల్-2023

**PRESS NOTE**

1. SSC పబ్లిక్ పరీక్షలు, ఏప్రిల్-2023 రాష్ట్రవ్యాప్తంగా **03-04-2023 (సోమవారం)** నుండి **18-04-2023 (మంగళవారం)** వరకు నిర్వహించబడతాయి.
2. **పరీక్షలు జరుగు రోజుల సంఖ్య**: ఎనిమిది (8)
   (6 రోజులు ప్రధాన సబ్జెక్టులు & 2 రోజులు OSSC & వృత్తి సంబంధిత సబ్జెక్టులు)
3. **సమయం మరియు వ్యవధి** : ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు.
   ("3 గంటల 15 నిమిషాల వ్యవధి")
4. **అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరవలసిన సమయం:** 08:45 AM నుండి 09:30 AM వరకు మాత్రమే. అభ్యర్థులు 09:30 AM తర్వాత పరీక్ష హాలులోకి అనుమతించబడరు.
5. **మొత్తం మీడియంల సంఖ్య**: ఏడు (7)
   (తెలుగు, ఇంగ్లీష్, కన్నడ, తమిళం, హిందీ, ఉర్దూ, ఒడియా)
6. **మొత్తం పాఠశాల నిర్వహణల సంఖ్య (School Managements):** పన్నెండు (12). ( ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, AP మోడల్ స్కూల్స్, APREIS, APSWRS, APTWRS, APGAHS, APBCWS, KGBV, ప్రైవేట్ ఎయిడెడ్ మరియు ప్రైవేట్ అన్ ఎయిడెడ్).
7. **పదవతరగతి కి అనుమతులు ఉన్న పాఠశాలల సంఖ్య: 11646**

**8.** **నమోదిత అభ్యర్థుల సంఖ్య:**

| | |
|---|---|
| SSC రెగ్యులర్ అభ్యర్థులు | : 6,09,070 |
| బాలుర సంఖ్య | : 3,11,329 |
| బాలికల సంఖ్య | : 2,97,741 |
| OSSC రెగ్యులర్ అభ్యర్థులు | : 1,525 |
| సప్లిమెంటరీ అభ్యర్థులు | : 53,410 |
| OSSC సప్లిమెంటరీ అభ్యర్థులు | :147 |
| **మొత్తం అభ్యర్థులు** | **: 6,64,152** |

**9**. SSC రెగ్యులర్ అభ్యర్థులు అత్యధికం గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 2,62,508 మరియు ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాటశాలల నుండి 2,11,522 మంది అభ్యర్థులు నమోదయ్యారు.

**11.** ప్రతి జిల్లాను "ఒక యూనిట్"గా పరిగణిస్తూ "26" జిల్లా**ల** నమూనా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు నిర్వహిస్తున్నాము.

**నమోదిత రెగ్యులర్ అభ్యర్థుల సంఖ్య అత్యధికం గా గల జిల్లాలు**:

అనంతపురము, కర్నూల్, ప్రకాశం.

**నమోదిత రెగ్యులర్ అభ్యర్థుల సంఖ్య అత్యల్పం గా గల జిల్లాలు**:

పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, బాపట్ల.

**12**. **ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాల సంఖ్య: 3349**

ఒక పరీక్ష హాలులో మొత్తం అభ్యర్థుల సంఖ్య: 24

**13**. హాల్ టిక్కెట్లు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ యొక్క అధికారిక వెబ్‌సైట్ www.bse.ap.gov.in లో 14-03-2023 నుండి అందుబాటు లో ఉంచడం జరిగింది.

**14.** **ఫ్లయింగ్ స్క్వాడ్‌లు & సిట్టింగ్ స్క్వాడ్‌లు**:

- నియమించబడిన మొత్తం ఫ్లయింగ్ స్క్వాడ్‌ల సంఖ్య : 156
- సిట్టింగ్ స్క్వాడ్‌ల సంఖ్య : 682
- సమస్యాత్మక పరీక్షా కేంద్రాలను గుర్తించి DEO లు అవసరమైన చోట సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయవచ్చు.
- కొత్తగా 104 పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు పాఠశాలల్లో ఇప్పటికే అమర్చిన సీసీటీవీ కెమెరాలను వినియోగించడం జరుగుతుంది.

15. 24 పేజీల జవాబుపత్రములు (24 page answer booklets), 12 పేజీల జవాబుపత్రములు (12 page answer booklets) మరియు గ్రాఫ్ షీట్ లు (Graph Papers) పరీక్షా కేంద్రాలకు పంపడం జరిగింది.

16. అభ్యర్థులు 24 పేజీల జవాబుపత్రములు ను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితము, సాంఘిక శాస్త్రము పరీక్షలకు 24 పేజీల జవాబు పత్రములు ఇవ్వబడతాయి.

17. 12 పేజీల జవాబు పత్రములు సంస్కృతము, ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్సెస్ మరియు వృత్తి విద్యా కోర్సుల పరీక్షలకు ఇవ్వబడతాయి. సైన్స్ పరీక్ష లో ఫిజికల్ సైన్స్ మరియు నేచురల్ సైన్సెస్ ప్రశ్నలకు జవాబులు వ్రాయటానికి విడివిడి గా OMRలు ఉన్న రెండు 12 పేజీల జవాబుపత్రములు ఒకే సారి అందించబడతాయి. విద్యార్థులు రెండు సబ్జెక్టులకు సమాధానాలు రాసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. **ఫిజికల్ సైన్స్ బుక్‌లెట్‌లో ఫిజికల్ సైన్స్ సమాధానాలను మరియు నేచురల్ సైన్స్ బుక్‌లెట్‌లో నేచురల్ సైన్స్ సమాధానాలను మాత్రమే రాయండి.**

18. డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ (SSC Board), విజయవాడలో 0866-2974540 ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ఇది 18-03-2023 నుండి 18-04-2023 వరకు అన్ని రోజులలో పని చేస్తుంది. జిల్లా స్థాయి కంట్రోల్ రూములు O/o DEOల నుండి 24 గంటల పాటు పనిచేస్తాయి.

19. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదు.

20. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ (CS) తో సహా ఎవరూ మొబైల్ ఫోన్‌లను తీసుకెళ్లడానికి అనుమతించబడరు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలైన ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, కెమెరాలు, ఇయర్‌ఫోన్‌లు, స్పీకర్‌లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు మొదలైన వాటిని పరీక్షా కేంద్రం ఆవరణలోకి అభ్యర్థులతో పాటు సిబ్బంది కి కూడా అనుమతి లేదు.

21. విద్యార్థులు, సిబ్బంది పరీక్షా కేంద్రాల కు పుస్తకాలు, సబ్జెక్ట్ కు సంబంధించిన పేపర్ లు తీసుకుని రాకూడదు

22. ప్రశ్నాపత్రాన్ని ఎవరైనా సామాజికమాధ్యమాల ద్వారా పరీక్షకు ముందు కాని, పరీక్ష జరిగే సమయం లో కాని ప్రచారం చేసినట్లైతే, ఆ ప్రశ్నాపత్రము ఏ పరీక్షా కేంద్రము నుండి, ఏ విద్యార్థి వద్ద నుండి తీసుకొనబడినదో కనుగొనే ఏర్పాట్లు చేయబడ్డాయి.

23. అక్రమాలకు పాల్పడే అక్రమార్కులపై 1997 నాటి **Act- 25 (మాల్‌ప్రాక్టీసెస్ నిరోధక చట్టం)** ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైంది.

24. **జవాబు పత్రాల మూల్యాంకనం**: జవాబు పత్రాల మూల్యాంకనం కోసం స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులు 19-04-2023 నుండి 26-04-2023 వరకు నిర్వహించబడతాయి.

**25. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సూచనలు:**

పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు Rc.No. 101/B-1/2023, తేదీ: 09-03-2023. కమీషనర్, పాఠశాల విద్యాశాఖ వారి ప్రొసీడింగ్ ద్వారా వివరణాత్మక సూచనలు అందించబడ్డాయి. అవి:

i. పరీక్షలు జరిగే రోజు వారీ సబ్జెక్టులను (పేపర్ కోడ్ వారీగా) తెలుసుకోవడానికి దయచేసి పరీక్ష టైమ్‌టేబుల్‌ను (అధికారిక వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉంది) గమనించగలరు. లేదా జారీ చేయబడిన హాల్ టికెట్ ను గమనించగలరు.

ii. పరీక్షా సమయాలు అన్ని ప్రధాన పరీక్ష రోజులలో ఉదయం 09:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు ఉంటాయి. వివరణాత్మక సమయాల కోసం, దయచేసి టైమ్‌టేబుల్‌ని చూడండి.

iii. అభ్యర్థులందరూ ఉదయం 08:45 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడతారు. అభ్యర్థులు 08:45 AM నుండి 09:30 AM వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడతారు.

iv. హాల్ టిక్కెట్లను పొందిన తర్వాత, అభ్యర్థులందరూ తమ పేరు, పుట్టిన రోజు, ఫోటో, సబ్జెక్ట్ లు మొదలైన అన్ని వివరాలను నిశితంగా ధృవీకరించాలని మరియు ఏదైనా వ్యత్యాసం ఉన్నట్లయితే పాఠశాల HM/ ప్రిన్సిపాల్‌ని సంప్రదించి సరిచేసుకోవాలి.

v. పరీక్షకు హాజరగు విద్యార్థులు తమ హాల్‌టికెట్లను పరీక్షా కేంద్రానికి తప్పకుండా తీసుకెళ్లాలి. ఏదైనా కారణం చేత వారు అలా చేయడంలో విఫలమైతే, వారు పరీక్షకు అనుమతించబడరు.

vi. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించే అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన పుస్తకాలు, పేపర్లు వెంట తీసుకెళ్లకూడదు. ఒక వేళ పరీక్షా కేంద్రంలో ఎవరైనా అభ్యర్థులు అట్టి పుస్తకాలు, పేపర్లు కలిగి ఉంటే నిబంధనల ప్రకారం అతని/ఆమెపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.

vii. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించే అభ్యర్థులు మొబైల్ ఫోన్‌లు లేదా ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, కెమెరాలు, ఇయర్‌ఫోన్‌లు, స్పీకర్లు, స్మార్ట్‌వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు మొదలైన ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తమ వెంట తీసుకెళ్లకూడదు. అట్టి పరికరాలను కలిగి ఉన్న అభ్యర్థులెవరూ ఉండకూడదు. ఒక వేళ పరీక్షా కేంద్రంలో ఎవరైనా అభ్యర్థులు అట్టి ఎలక్ట్రానిక్ పరికరాలు కలిగి ఉంటే నిబంధనల ప్రకారం అతని/ఆమెపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.

viii. అభ్యర్థులు 24 పేజీల సమాధానాల బుక్‌లెట్‌ను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలి. అభ్యర్థులు ప్రతి ప్రశ్న యొక్క పద పరిమితిని ఖచ్చితంగా పాటించాలని మరియు సమాధానాల బుక్‌లెట్‌లోని ఏ పేజీలను వృథా చేయకూడదని సూచించబడింది. ఎందుకంటే సమాధానాల నాణ్యత ఆధారంగా మార్కులు ఇవ్వబడతాయి మరియు సమాధానాల పొడవు ఆధారంగా కాదు.

ix. సైన్స్ పరీక్ష లో ఫిజికల్ సైన్స్ మరియు నేచురల్ సైన్సెస్ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయటానికి విడివిడి గా OMRలు ఉన్న రెండు 12 పేజీల సమాధానాల బుక్‌లెట్లు ఒకే సారి అందించబడతాయి. విద్యార్థులు

రెండు సబ్జెక్టులకు సమాధానాలు రాసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. **ఫిజికల్ సైన్స్ బుక్‌లెట్‌లో ఫిజికల్ సైన్స్ సమాధానాలను మరియు నేచురల్ సైన్స్ బుక్‌లెట్‌లో నేచురల్ సైన్స్ సమాధానాలను మాత్రమే రాయండి.**

x. అత్యవసర పరిస్థితుల్లో మినహా అభ్యర్థులు ఉదయం 09:30 నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్లడానికి అనుమతించబడరు.

xi. అభ్యర్థులు 12:45 PM లోపు పరీక్ష హాల్ నుండి ప్రశ్న పత్రాన్ని లేదా సమాధానపు బుక్‌లెట్‌ను తీసుకెళ్లడానికి అనుమతించబడరు.

xii. పరీక్ష సమయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడిన అభ్యర్థులు G.O.Rt.No. 872, SE (పరీక్షలు) విభాగం, తేదీ: 16-05-1992 లోని ఆదేశాల ప్రకారం తదుపరి పరీక్షలను వ్రాయడానికి అనుమతించబడరు మరియు ముందు రాసిన పరీక్షల ఫలితాలు కుడా వెల్లడించబడవు.

xiii. "OMR బార్ కోడింగ్" అన్ని పేపర్‌లకు పొడిగించబడింది - SSC, OSSC మరియు వొకేషనల్ SSC. పరీక్ష ప్రారంభానికి ముందు, అభ్యర్థికి 24 పేజీలు కలిగిన ఆన్సర్ బుక్‌లెట్ మరియు ఆ రోజు పరీక్ష వివరాలను కలిగి ఉన్న ప్రింటెడ్ బార్-కోడెడ్ OMR షీట్ అందించబడుతుంది. అభ్యర్థి OMR షీట్‌లో ముద్రించిన వివరాలను అతని/ఆమె పేరు, ఫోటో, రోల్ నంబర్ మొదలైన వాటితో ధృవీకరించాలి మరియు సూచించిన విధంగా అతనికి/ఆమెకు సంబంధించినది అయితే దానిని సమాధాన బుక్లెట్ కు పిన్ మెషిన్ తో సూచించిన చోట పిన్ చెయాలి. OMR షీట్ సదరు విద్యార్థిది కానట్లైతే, అతను/ఆమె దానిని ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకురావాలి మరియు సరైన OMR షీట్ పొందాలి. OMR షీట్ వెరిఫికేషన్ తర్వాత అభ్యర్థులు సమాధానాలు వ్రాయడం ప్రారంభించాలి.

xiv. అభ్యర్థి పేరు, రోల్ నంబర్ లేదా అభ్యర్థి యొక్క ఏవైనా ఇతర వివరాలు 24-పేజీల జవాబు బుక్‌లెట్, మ్యాప్ లేదా గ్రాఫ్ షీట్‌లోని ఏ పేజీలోనైనా వ్రాయకూడదు.

xv. అభ్యర్థులందరూ అతనికి/ఆమెకు కేటాయించిన కేంద్రంలో మాత్రమే పరీక్షలకు హాజరు కావాలి, అభ్యర్థిని మరే ఇతర పరీక్షా కేంద్రంలో అనుమతించరు.

xvi. అభ్యర్థులు తన సొంత వాటర్ బాటిల్, పెన్, పెన్సిల్ మరియు ఇతర స్టేషనరీని తీసుకురావచ్చు. హాలు లోపల వస్తువుల మార్పిడి ఖచ్చితంగా నిషేధించబడింది.

xvii. పరీక్షా కేంద్రం ఆవరణలో చెత్త వేయడం, వ్యక్తిగత వస్తువులను వదిలివేయడం పూర్తిగా నిషేధించబడింది.

xviii. అభ్యర్థులందరూ ప్రశ్న పత్రాల లీకేజీ లేదా నకిలీ/అంచనా ప్రశ్న పత్రాల గురించి తప్పుడు మరియు నిరాధారమైన పుకార్లకు పాల్పడవద్దు. నిబంధనల ప్రకారం తప్పుడు/నిరాధారమైన పుకార్లను వ్యాప్తి చేస్తున్న అభ్యర్థులపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.

xix. అభ్యర్థులందరూ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, A.P. అధికారిక వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా అనుసరించాలి. ప్రామాణికమైన నవీకరణలు మరియు సమాచారం కోసం www.bse.ap.gov.in మరియు ఏదైనా సమాచారం లేదా స్పష్టీకరణ కోసం dir_govexams@yahoo.comకు వ్రాయడం ద్వారా కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

**26. పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థుల తల్లిదండ్రులు/సంరక్షకులకు మార్గదర్శకాలు & సలహాలు:**

I. తల్లిదండ్రులు/ సంరక్షకులు పరీక్ష ప్రారంభానికి ఒకరోజు ముందు పరీక్షా కేంద్రం ని సందర్శించాలి. అందువలన పరీక్ష ప్రారంభం రోజున పరీక్ష కేంద్రాన్ని సులువుగా చేరవచ్చు..

II. అభ్యర్థుల్లో ఆందోళన, భయాన్ని కలిగించే వదంతులను నమ్మవద్దు.

III. రాత్రిపూట ఎక్కువ గంటలు కూర్చుని చదవమని పిల్లలను ఒత్తిడి చేయకండి.

IV. ఆందోళన మరియు ఉద్రిక్తతను నివారించడానికి విద్యార్థులు రిపోర్టింగ్ సమయానికి ముందుగా అంటే 08:45 AM లేదా ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవడం మంచిదని నిర్ధారించుకోండి.

V. పరీక్షా కేంద్రానికి అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, స్కేలు తదితర స్టేషనరీలను తప్పకుండా తీసుకెళ్లేలా చూసుకోవాలి.

VI. పరీక్ష హాల్‌లో ఇతర అభ్యర్థుల తో మాట్లాడవద్దని మరియు ఇతర దుష్ప్రవర్తనలకు పాల్పడవద్దని వారి పిల్లలను హెచ్చరించాలి.

**డి. దేవానందరెడ్డి**

**సంచాలకులు,**

**ప్రభుత్వ పరీక్షల సంచాలకుల వారి కార్యాలయము.**